# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 11 సెప్టెంబర్, 2018.

## మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టుకు ఖండన

ఉద్యోగ భద్రత, హక్కుల రక్షణకోసం శాంతియుతంగా పోరాడుతున్న మున్సిపల్ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

గత 3 సంవత్సరాలుగా ఉద్యోగ భద్రత, జీత భత్యాల భద్రతకు ప్రమాదకరమైన జి.వోని రద్దు చేయాలని వారు చేస్తున్న పనిని ప్రయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు వీలుగా ప్రభుత్వం జారీ చేసిన జి.వో.279ని రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ అన్ని సంఘాలు డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం పెడ చెవిన పెట్టింది. ఇటీవల మంత్రులు, అధికారుల సమక్షంలో జరిగిన చర్చల్లోనూ ప్రభుత్వ కార్మికుల సమస్యలపైన నిర్దిష్ట హామీ ఇవ్వడానికి ప్రభుత్వం నిరాకరించడం అన్యాయం.

కార్మికుల న్యాయసమ్మత కోర్కెల పరిష్కారానికి ఈ రోజు మున్సిపల్ ఆఫీసుల వద్ద ధర్నా చేయడానికి ప్రయత్నించిన కార్మికులపై పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించి అక్రమంగా అరెస్టులు చేశారు. విజయవాడలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, యూనియన్ ఉపాధ్యక్షులు ఎం.దేవిడ్, నగర అధ్యక్షులు జ్యోతిబసులతో పాటు జిల్లాల్లో పెద్ద ఎత్తున అరెస్టులకు పాల్పడ్డారు. ఈ సందర్భంగా అనేకమంది మహిళా కార్మికులకు గాయాలయ్యాయి.

మున్సిపల్ కార్మికుల న్యాయసమ్మత కోర్కెల్ని ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ నిర్బంధ చర్యల్ని ఖండించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి